# సిరి

తెలుగు డిజిటల్ దినపత్రిక

...People Voice | www.siridaily.com

సోమవారం, డిసెంబర్ 16, 2025 | సంపుటి-2 సంచిక-1 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily




## బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి మలుపు

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అదోగతి
- గ్రామాలు అభివృద్ధి చేసింది కేసీఆర్
- అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు
- ఎమ్మెల్యే సునితారెడ్డి

6

## సర్పంచి అభ్యర్థి భర్త హల్ చల్



- ఎన్నికల రోజు సెల్ ఫోన్ టవర్ ఎక్కిన వైనం
- తన ప్రత్యర్థులు ఓటర్లను మభ్య పెడుతున్నారు
- తాండా పెద్దలు నా గెలుపునకు మద్దతు ఇవ్వాలి
- పెద్ద తాండా సర్పంచ్ అభ్యర్థి భర్త శంకర్ నాయక్

2



# ప్రశాంతంగా ముగిసిన రెండో విడత ఎన్నికలు!



- సంగారెడ్డి జిల్లాలో 82.75 శాతం నమోదు
- మెదక్ జిల్లాలో 88.80 శాతం
- కోనాయిపల్లి పీటీలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ఘర్షణ
- సంగారెడ్డి, మెదక్ జిల్లాలో హస్తం జోరు
- సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ దే పైచేయి
- సత్తాచాటని కమలం

సంగారెడ్డి జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆందోల్, చౌటకూర్, ఝురాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్‌పల్లి, జహీరాబాద్ మండలాల్లోని 243 గ్రామ పంచాయతీలు, 2,163 వార్డులు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 14 సర్పంచ్‌లు, 222 వార్డులు ఏక్రగీవం కావడంతో మిగిలిన 229 సర్పంచ్, 1,941 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి మందకొడిగా సాగిన పోలింగ్ ఒక్కసారిగా పుంజుకుంది. ఉదయం 9 గంటల వరకు 24.66 శాతం నమోదు కాగా, ఉదయం 11 గంటలకు 59.87 శాతం, మధ్యాహ్నం 1 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 82.75 శాతం నమోదైంది. జిల్లాలో రెండో విడతకు 2,99,578 ఓటర్లకు గాను 2,47,911 ఓట్లు పోలయ్యాయి. ఈ దఫాలో మునిపల్లి మండలంలో అత్యధికంగా 88.44 శాతం నమోదైంది. అదేవిధంగా రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లాలోని 8 మండలాల్లో ఎన్నిక జరిగింది. జిల్లాలోని చేగుంట, మనోహరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట, రామాయంపేట, చిన్నశంకరంపేట, తూప్రాన్ మండలాల్లోని 149 పంచాయతీలు, 1,290 వార్డులు ఉండగా ఇందులో 7 సర్పంచ్ స్థానాలు, 254 వార్డులు ఏక్రగీవం అయ్యాయి. దీంతో మిగిలిన 142 సర్పంచ్, 1,036 వార్డులకు ఎన్నికలు జరిగాయి. రెండో విడత మండలాల్లో 1,72,656 మంది ఓటర్లు ఉండగా 1,53,313 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటలకు 21.83 శాతం, ఉదయం 11 గంటలకు 59.26 శాతం, పోలింగ్ ముగిసే సమయానికి 88.80 శాతం నమోదైంది.



3

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



2

కొత్తగా జీహెచ్ఎంసీలో చేరిన మున్సిపాలిటీలు

# కొంత మోదం మరికొంత ఖేదం

తెలంగాణ ప్రభుత్వం 2025 నవంబర్ 25న జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు,కార్పొరేషన్లను (20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు) విలీనం చేసింది, ఇది డిసెంబర్ 2 నుంచి అమలులోకి వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్ ప్రాంతాల్లోని పెద్ద అంబర్పేట్, జల్పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్కేసర్, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్, బడంగ్పేట్, బండ్లగూడ జాగీర్, మీర్పేట, బోడుప్పల్, నిజాంపేట్, ఫిర్జాదిగూడ, జవహర్నగర్. విలీనంతో జీహెచ్ఎంసీ పరిధి 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి మెగా సిటీగా మారుతుంది.

కేవీ రవీందర్, (సిరి న్యూస్ పటాన్ చెరు)